550 లీటర్లు బెల్లపు ఊటలు ధ్వంసం

విశాలాంధ్ర - మెళియాపుట్టి : 550 లీటర్లు పులిసిన బెల్లపు ఊటలను ధ్వంసం చేసినట్లు టెక్కలి ఎస్.ఈ.బి. ఎస్ఐ గణేష్ తెలిపారు. గురువారం నాడు మండలంలో గల ఎర్ర మానుగూడ గ్రామానికి ఆనుకుని ఉన్న కొండలపై తనిఖీ చేసి సుమారు 550 లీటర్లు బెల్లపు ఊటలను ధ్వంసం చేయడంతో పాటు సుమారు 40 లీటర్ల నాటుసారాను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశారన్నారు. ఈ దాడులలో ఆయనతోపాటు సిబ్బంది ఉన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలి

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఉదయం 6 గంటలకు ప్రారంభం
- జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవకార్యక్రమంలో అందరూ పాల్గొనాలని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టరెట్ సమావేశం మందిరంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అంత ర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశానికి జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ మాట్లాడుతూ సంబంధిత శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. యోగా వల్ల మానసిక ఒత్తిడి తగ్గి, శారీరక ఆరోగ్యం, జ్ఞాపకశక్తి, మానసిక ప్రశాంతత యోగా ద్వారా లభిస్తుందన్నారు. ఈ నెల 21వ తేదీన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఉదయం 06.00గం.ల నుండి 08.00గం.ల వరకు ఆయుష్ శాఖ, ఎన్.వై.కె ఆధ్వర్యంలో అంత ర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు జరుగనున్నాయని, యోగా శిక్షణ కేంద్రాల వారు కూడా ఇందులో పాల్గొని యోగా వలన కలిగే ఉపయోగాలు గురించి వివరించనున్నరని, కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వాకర్స్ క్లబ్ సభ్యుల, యోగా శిక్షణ కేంద్రాల వారు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనెలా చర్యలు చేపట్టాలన్నారు. ఆయుష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్.పి. జగదీష్ మాట్లాడుతూ చేపడుతున్న ఏర్పాట్లు వివరించారు. అలాగే జిల్లాలో ఉన్న ఆయుష్ పి హెచ్సిల్లో కూడా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రచారం నిమిత్తం ముద్రించిన స్టికర్స్, కరపత్రాలు జాయింట్ కలెక్టర్ విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు, ఎపిసి సర్వశిక్షాభియాన్, జిల్లా విద్యాశాఖధికారి వెంకటేశ్వరరావు, యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్య నిర్వహణాధికారి బి.వి.ప్రసాదరావు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ శ్రీధర్, జిల్లా పర్యాటక అధికారి ఎన్.నారాయణరావు, నెహ్రూ యువ కేంద్ర జిల్లా సమన్వయకర్త ఉజ్వల్, జిల్లా పౌర సంబంధాల అధికారి కె.బాలమాన్ సింగ్ పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో వ్యవసాయ రంగం నిర్వీర్యం : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : మానవ మనుగడకు ప్రధానమైన వ్యవసాయ రంగాన్ని వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఎమ్మెల్యే గొండు శంకర్ మండిపడ్డారు. పార్టీ పేరులో రైతును వెనుక బెట్టిన విధంగానే రైతాంగ సంక్షేమాన్ని చిట్ట చివరికి నెట్టేసారని ఆరోపించారు. శ్రీకాకుళం గ్రామీణ మండల పరిధిలోని చింతాడ వద్ద వంశధార కుడి ప్రధాన కాలువ ఎత్తి పోతల పథకాన్ని ఆయకట్టు రైతులు, టీడీపీ నేతలతో కలసి అయన గురువారం పరిశీలించారు. ప్రధాన కాలువను అనుసరించి అంపోలు వరకు పర్యటించిన అయన కాలువ పనుల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కాలువ పనుల పరిశీలన గురించి ముందుగానే సమాచారం ఇచ్చినా సంబంధిత ఉన్నంతధి కారులు రాకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, దేశానికి వెన్నుముఖ లాంటి రైతు నడ్డి విరిచే విధంగా గత వైసిపి ప్రభుత్వం వ్యవహారించిందన్నారు. గ్రామీణ, గార మండల శివారు భూములకు నీరందించే వంశధార కుడి ప్రధాన కాలువ నిర్వహణ గాలికి వదిలేశారని విమర్శించారు. కాలువలను పర్యవేక్షించే రహదారులను వారి స్వార్ధ ప్రయోజనాలకు బ్రహ్మాండంగా వేసుకున్నారని, గత అయిదేళ్లలో కాలువల్లో ఒక్క తట్టడు మన్ను కూడా తీయలేదని ఆరోపించారు. రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. చిట్ట చివరి భూములకు కూడా సాగు నీరందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. వ్యవసాయదారితమైన జిల్లాకు చెందిన అచ్చెనాయుడు వ్యవసాయ శాఖమంత్రిగా రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. మంత్రి పదవిని అందుకుని తొలిసారిగా జిల్లాకు వచ్చిన అచ్చెనాయుడు సాగునీటి రంగంపై దృష్టి సారించారన్నారు. అందులో భాగంగా గ్రామీణ, గార మండలాల పరిధిలో సాగునీరందించే 24, 26,27ఆర్, 27ఆర్. ఎల్. కాలువలను పరిశీలించడం జరిగిందన్నారు. కాలువల మరమ్మతు పనులు, పూడికతీత పనులు సత్వరమే చేపట్టాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం తిరిగి కాలువ పనులను పరిశీలిస్తామని, చివరి భూమల వరకు సాగునీరు అందజేసి రైతాంగానికి అండగా ఉంటామని రైతులకు భరోసా ఇచ్చారు.

బోరుభద్రలో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం బోరుభద్ర గ్రామంలో కోటబొమ్మాళి జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ బి.ఎం.ఆర్.ప్రసన్నలత ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జ్ ప్రసన్న లత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. వాతావరణం కాలుష్యం జరక్కుండా ప్రతి ఒక్కరు తమ వంతుగా పాటుపడాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉండవచ్చు అని అన్నారు. మండల న్యాయ సంఘం ద్వారా ఉచిత న్యాయ సలహాలు అందిస్తారని అన్నారు. అనంతరం బోరుభద్రలో మెడికల్ క్యాంపు ప్రారంభించారు. రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఎల్. సంధ్యారాణి, పి. స్వాతి, న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు ఎల్.శ్రీనివాసరావు, శ్రీలక్ష్మి, స్థానిక సర్పంచ్ బుసకల. లక్ష్మీకాంతం లక్ష్మయ్య, చింతాడ జయ చిన్నారావు, బోరుభద్ర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాగోటి రామక్రిష్ణ, జిల్లా ఉపాధ్యాయ సంఘము అధ్యక్షుడు బాదాన రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగ్‌లు, పాఠ్య పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలం చినవంక పాఠశాలలో చదువుతున్న 21 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు, పాఠ్య పుస్తకాలను గురువారం సర్పంచ్ ప్రతినిధి దువ్వాడ హేమబాబు చౌదరి చేతులు మీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రతినిధి దువ్వాడ హేమబాబు చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ బడుల్లోనే శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం.ధర్మారావు, మదనాల సింహాచలం, ఇరోతు రాంకీ, నగేష్, కొంచాడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యానికి మేలు

విశాలాంధ్ర - కవిటి : మండల కేంద్రమైన కవిటి శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భాగంగా విద్యార్థులకు యోగా గురువు గుండియాల అనంత్ ఆధ్వర్యంలో యోగా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా యొక్క ప్రాముఖ్యతను పతాంజలి యోగ గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. యోగా విశిష్టత యోగా వలన కలిగే లాభాలు యోగ ఆసనాలు వలన విద్యార్థి దశలో వచ్చే ఉపయోగాలు గురించి ఏవో రాణి, ప్రిన్సిపాల్ బిందు మాధవి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులచే వృక్షాసన్, పద్మాసనం వంటి ఆసనాలు వేసి విద్యార్థులకు వాటి ఉపయోగాలు తెలియజేశారు. ప్రతిరోజు ప్రతి విద్యార్థి ఉదయం పరగడుపున ఈ ఆసనాలు వేయటం వలన అధిక లాభాలు కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థి చదువుకు వాకర్స్ చేయూత

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : నగరంలో ని వాంబే కాలనీకి చెందిన నిరుపేద విద్యార్థి చింతగడ దివ్యశ్రీ ఇంటర్మీడియేట్ పరీక్షల్లో 979 మార్కులు సంపాధించి, జేఈఈ మెయిన్స్ పరీక్ష ల్లో 3700 ర్యాంక్ తో త్వరలో ఐఐటీ లేదా ఎన్ఐటీలో ప్రవేశం పొందనుంది. పేదరికం చదువులకు అడ్డుగా నిలిచిన విషయం తెలిసికొని స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గురువారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో 15 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ ప్రతినిధులు బివి రవిశంకర్, బి.దేవీ ప్రసాద్ వాకర్స్ సంఘాల కో ఆర్డినేటర్ ఎస్. జోగినాయుడు లు మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డు కాకూడదనే ఉద్దేశంతోనే నడక సంఘాల సభ్యులు అంతా ముందుకు వచ్చి దివ్య తేజశ్రీకు ఆర్థిక సహాయాన్ని అందించామని అన్నారు. జెసీఐ మణిశర్మ మరియు స్వచ్ఛంద సేవకులు సాయిబాబా వారి అభ్యర్థన మేరకు ఈ ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు జి. ఇందిరా ప్రసాద్, పీజీ గుప్తా, గేదెల లక్ష్మీ, బరాటము శ్రీనివాస్, గుడ్ల జగ్గారావు, ఆర్ సి పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో పలువురు చిన్నారులకు గాయాలు

విశాలాంధ్ర - జలుమూరు : జలుమూరు మండలం చల్లవాని పేట జగనన్న కాలనీలో కుక్కలు గుంపులు పెరిగి చిన్నారుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నాయి. గత వారం రోజులుగా ఇదే కాలనీలో పళ్ళ రాము కుమార్తెను, మొక్కల రాము కుమారుడును, తోట కృష్ణవేణి ప్రసాద్‌రావు మనవడు, మూడేళ్ల జస్వంత్‌పై కుక్కలు దాడి చేసి ముక్కలు పీకాయి. రోజురోజుకు ఇంటి నుండి బయటకు రావడానికి పిల్లలు భయాందోళన చెందుతున్నారు, తల్లిదండ్రులు చూడకపోతే పిల్లలు ప్రాణాలు పోతాయని పలువురు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలకు వెళ్లేందుకు బయట ఆడాలన్న చాలా ఇబ్బందికరంగా ఉందని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

ఆర్‌బికేలో రైతులకు వరి విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - కొత్తూరు : మండలం కుంటిభద్ర గ్రామం ఆర్.బి.కేలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు వరి విత్తనాలు పంపిణీ జరిగింది. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు కావలసిన విత్త నాలు అందు బాటు లో ఉన్నాయి అని అధికారులు తెలిపారు. ఈ కార్ర్యమంలో ఎంపీటీసీ ఏ.సుశీల, టీడీపీ పెద్దలు గురండీ ఎంపీటీసీ ఏ.బైరాగి నాయుడు పంచాయితీ కార్యదర్శి ఆర్.కే.బట్టు తదితరులున్నారు

రైతులకు నాణ్యమైన వరి విత్తనాలు అందచేయాలి
ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : ఖరీఫ్ సీజన్‌లో రైతులకు నాణ్యమైన వరి విత్తనాలు వ్యవసాయశాఖ అధికారులు అందచేయాలని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. గురువారం మండలంలో మాకివలస గ్రామంలో రైతాంగానికి సబ్సిడీపై వరి విత్తనాలను వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హాయాంలో రైతులు సాగునీటి కోసం ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే వ్యవసాయశాఖ ఏ.డి, కె.రవీంద్రభారతి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా వరి విత్తనాలకు డబ్బులు కట్టిన రైతులకు 2,500వరి విత్తనాలు అందచేశామన్నారు. అంతేకాక ప్రైవైట్ డీలర్స్ వద్ద సుమారు 6,324వరి విత్తనాలు అందుబాటులో వున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, ఆరంగి మురళీధర్, టిడిపి నాయకులు, శిమ్మ చంద్రశేఖర్, మిరియాపల్లి వెంకటఅప్పలనాయుడు, ఖైరి భాస్కరరావు, యాళ్ళ వేణుగోపాలరావు, లుకులాపు రాంబాబు, శిమ్మ జగన్నాథం, కరుకోల రమేష్, ఆర్.బి.రామన్న, వైసిపి నాయకులు, చింతు రామారావు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి చెల్లించాలి

- రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల పై శ్వేత పత్రం విడుదల చేయాలి
- ఏఐవైఫ్ నాయకుల డిమాండ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : కొత్తగా ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా నిరుద్యోగ యువతకు భృతి నెలకు రూ.3 వేలు అందించాలని, రాష్ట్రం లోని ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల వివరాల పై శ్వేత పత్రం విడుదల చేయాలనీ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోరు వాసు, కొన్న శ్రీనివాసరావు లు కోరారు. స్థానిక ఎన్ ఆర్ దాసరి క్రాంతి భవన్ లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఎన్ని ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయనే విషయం ప్రజలకు తెలియజేయాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, నిరుద్యోగ యువత కు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు కోరారు. ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు వై.అప్పలసూరి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రామోజీరావు మృతి తీరని లోటు

రామోజీరావుకు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర- శ్రీకాకుళం టౌన్ : సమసమాజ స్థాపనకు రామోజీ అక్షరాల సమరం చేశారని, రామోజీరావు మృతి తీరనిలోటని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నాగవలి హొటల్ లో లైన్స్ క్లబ్ శ్రీకాకుళం ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రామోజీరావు సమస్మరణ సభ గురువారం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గొండు శంకర్ ముందుగా రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ జర్నలిజంలో నూతన ఒరవడిని ప్రవేశపెట్టిన గొప్ప దార్శనికుడని కొని యాడారు. పేదవర్గాలకు అండగా ఆయన కథనాలు ఎంతో దోహదపడ్డా యన్నారు. తెలుగు పాత్రికే యతకు రామోజీరావు విశ్వసనీయత జోడించారని, మీడియా రంగానికి ఆయన లేని లోటు పూడ్చలేనిదన్నారు. ఎన్నో రంగాల్లో ఆయన వ్యాపార సంస్థలను ఆరంబించి నిజాయితీకి మారు పేరుగా సంస్థలను నడిపారని ప్రశంసించారు. ఆయన నడిచిన మార్గం ప్రజలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో దాతలను అభినందించారు. ప్రపంచస్థాయి ఫిలింసిటీని ఏర్పాటు చేసి ఎందరో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జోనల్ చైర్మన్ నటుకుల మోహన్, అధ్యక్షులు పొన్నాడ రవికుమార్, బాడన దేవ భూషణ్, మైలిపల్లి నరసింహమూర్తి, ఇప్పిలి తిరుమల రావు, జేసిఐ అధ్యక్షులు బెందాళం వరలక్ష్మి, దూసి సంతోష్, శిల్లా మణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వసతి గృహాల్లో ఇండోర్ రెసిడ్యువల్ స్ప్రేయింగ్

విశాలాంధ్ర - పోలాకి : యాంటీ మలేరియా మాసోత్సవాల్లో భాగంగా ఇండోర్ రెసీడ్యూవల్ స్ప్రెయింగ్ కార్యక్రమం నిర్వహించినట్లు పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర విస్తరణ అధికారి డాక్టర్ నల్లి రవి కుమార్ తెలిపారు. ఈ మేరకు పోలాకి ప్రాథ మిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల పోలాకి, గంగివలస మరియు ఈదులవలస గ్రామాల్లో గల ప్రభుత్వ వసతి గృహాలలో కార్యక్రమం చేపట్టారు. మలేరియా వ్యాధి పరిశోధకులు ఆధ్వర్యంలో స్ప్రేయింగ్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. గురువారం జరిగిన కార్యక్రమంలో డా.రవికుమార్ మాట్లాడుతూ మలేరియా వ్యాధిని వ్యాప్తి చేసే అనాఫిలిస్ దోమల నివారణకు ఐ.ఆర్.ఎస్ (ఇండోర్ రెసిడెన్ (స్ప్రేయింగ్) సరైన మార్గమని అన్నారు. ఏ.సి.యమ్ (ఆల్ఫా సైపర్ మెత్రిన్) అని కీటక నాశనమందు వసతి గృహాల్లో దోమలు పెరగకుండా స్ప్రే చేయడం జరిగిందని ఈ స్ప్రే ఇండోర్లో ముఖ్యంగా గోడల మీద స్ప్రే చేయడం ద్వారా ఒక రోగిని కరిచిన దోమ ఇంటిలో గోడల మీద వాలడం ద్వారా అంతవరకు స్ప్రే చేసిన కీటక నాశనం వల్ల చనిపోతుందని తెలిపారు. గంగివలస కేజీబీవీ పాఠశాలలో, పోలాకి ప్రభుత్వ వసతి గృహంలో, ఈదులవలస ఏపీ మోడల్ స్కూల్ హాస్టల్ లో ఇండోర్ రెసిడ్యువల్ స్ప్రే చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా ప్రోత్సాహాన్ని అందించిన వసతి గృహం వెల్ఫేర్ ఆఫీసర్లకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఈశ్వరమ్మ, శేఖర్ బాబు, లక్ష్మి, స్థానిక సిహెచ్ఓలు, స్థానిక ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశ కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

రెవెన్యూ విధులపై అవగాహన కలిగి ఉండాలి
ఆర్డీవో భరత్ నాయక్

విశాలాంధ్ర - పలాస : రెవిన్యూ శాఖలో పని చేస్తున్న అధికారులు రెవెన్యూ విధులు, రెవెన్యూ రికార్డులపై అవగాహన కలిగి ఉండాలని, రెవెన్యూ చట్టాలకు అనుగుణంగా పని చేయాలని పలాస ఆర్డీవో భరత్ నాయక్ రెవెన్యూ అధికారులకు సూచించారు. పలాస తహశీల్దార్ కార్యాలయంలో గురువారం రెవెన్యూ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం రెవెన్యూ ఉద్యోగులు ఆర్డీవో భరత్ నాయక్, తహశీల్దార్ ఎస్ఎస్‌విఎస్ నాయుడు, ఆర్డీవో కార్యాలయం ఎఓ జె సూర్యనారాయణ, రిటైర్డు తహశీల్దార్ రామారావుకు ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆర్డీవో భరత్ నాయక్ మాట్లాడుతూ 1786 లో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేసిందని, గత ప్రభుత్వం జూన్ 20 రెవెన్యూ డే గా ప్రకటించడంతో రెవెన్యూ డే ను జరుపుకుంటున్నామని తెలిపారు. రెవెన్యూ శాఖలో మెలుకువలు తెలుసుకోవడం ద్వారా ప్రజలకు మరింత సేవలు అందించే అవకాశం ఉంటుందన్నారు. రాజకీయ నాయకుల ఒత్తిడిలకు తలొగ్గకుండా ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ప్రభుత్వంలో ఉన్న అన్నీ శాఖల్లో రెవెన్యూ శాఖకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. మనిషి జననం నుంచి మరణం వరకు రెవెన్యూ శాఖ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు అండగా నిలబడి సేవలు అందించే గొప్ప శాఖ రెవెన్యూ శాఖ అని కొనియాడారు. కార్యక్రమంలో పలాస డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మి నారాయణ, డిటి రామకృష్ణ, మండల సర్వర్ గిరి ప్రసాద్, ఆర్ఐ నిరంజన్, విఆర్వోలు పోలాకి సోమేశ్వర రావు, కంచరాన ఖగేశ్వరరావు, సురేష్ కుమార్, ప్రసాద్ కళ్యాణి, సంతోష్, రాజేష్ రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురానికి బస్సు పునరుద్ధరించండి : టీడీపీ అధ్యక్షులు కత్తిరి

విశాలాంధ్ర - జలుమూరు : శ్రీకాకుళం నుండి సార్వకోట మండలం గోపాలపురం బస్సు గత కొంతకాలంగా నిలిచిపోయిందని దీనిని తక్షణమే పునరుద్ధించాలని సారవకోట టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ కోరారు. పాఠశాలలు సెలవుల నుండి బస్సు నిలిపివేశారని పాఠశాల ప్రారంభ మయ్యాయి కనుక ఇటు విద్యార్థులకు ప్రజలకు ప్రయాణ సౌకర్యం కల్పించే దిశగా బస్సును పునర్దరించాలని ఆయన అధికారులను కోరారు. స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి ఈ విషయాన్ని తెలిపి ఆయన అధికారులతో మాట్లాడారని కత్తిరి తెలిపారు. కొద్ది రోజుల్లో బస్సు పునర్దరిస్తామని ఆర్టీసీ అధికారులు తెలియజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారని చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు
మండల విద్యాశాఖాధికారి పద్మనాభం

విశాలాంధ్ర - మెళియాపుట్టి : ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు విద్యార్థులు సాధి స్తున్నారని మండల విద్యా శాఖాధికారి మల్లారెడ్డి పద్మనాభం తెలిపారు. విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు ప్రభుత్వ పాఠశాలల యొక్క ఔన్నత్యాన్ని, ఔధార్యాలను ప్రజలకు తెలియజేయాలన్న ఉద్దేశంతో "మనం బడికి పోదాం" కార్యక్రమంలో భాగంగా గురువారం మెళియాపుట్టి మండల కేంద్రానికి చెందిన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె. రఘుపతి ఆధ్వర్యంలో విద్యార్థులు మెళియాపుట్టి పురవీధుల్లో "బడిఈడు పిల్లలు-బడిలో ఉండాలి", ఎక్కడికో ఎందుకు-ప్రభుత్వ బడులుండగా" అన్న నినాదాలతో అవగాహన ర్యాలీను నిర్వ హించారు. అందులో ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి మల్లారెడ్డి పద్మనాభం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే ప్రతి విద్యార్థి చదవాలని, దాని కోసం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నా మన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థులే అధికంగా సత్ఫలితాలను సాధించి రాణిస్తున్నారన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ఆయనతో పాటు ఉపాధ్యాయులు జి.మమత, ఖగేశ్వరరావు, జీవరత్నం, సిబ్బంది, విద్యార్థులున్నారు.

వ్యవసాయాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లాలో వ్యవసాయాభివృద్ధిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వ్యవసాయం దాని అనుబంధ శాఖలైన హార్టికల్చర్, సెరికల్చర్, పశుసంవర్ధక శాఖ, ఫిషరీస్, మార్కెటింగ్, కో-ఆపరేటివ్, ఎపిఎంఐపి, వంశధార తదితర శాఖల గురించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందించే ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈసారి జిల్లాలో 1,82,325 హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేసే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఇందులో వరి 1,61,500 హెక్టార్లు, మొక్క జొన్న 14000 హెక్టార్లు ప్రధానంగా సాగు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. విత్తన పంపిణీకి సంబంధించి 38,882 క్వింటాళ్లకు 31699 క్వింటాళ్ల విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని, అందులో 16,904 క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ పూర్తయిందని చెప్పారు. ఎరువులకు సంబంధించి 1,18,820 మెట్రిక్ టన్నులు జిల్లాకు కేటాయించడం జరిగిందని ఇందులో 33,000 మెట్రిక్ టన్నులు ఇప్పటి వరకూ పంపిణీ కోసం సిద్ధం చేయడం జరిగిందని, ఆర్బికేల ద్వారా త్వరితగతిన రైతులకు ఇవ్వడానికి ప్రణాళిక పూర్తి చేశామన్నారు. గత ఏడాది జిల్లాలో 8029 కోట్ల రూపాయల పంట రుణాలు రైతులకు ఇవ్వడం జరిగిందని ఈసారి కూడా అర్హులైన రైతులందరికీ పంట రుణాలు మంజూరు చేసి రైతులకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. పి. ఎం. కిసాన్ కింద జిల్లాలో 2.29 లక్షల మంది రైతులకి రూ.45.8 కోట్లు నిధులు వారి వారి ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. పశుసంవర్ధక శాఖ పై సమీక్షలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో చాలావరకు పాడి రైతులు ఉన్నారని పశుసంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న పథకాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో పాలు, గుడ్లు, మాంసం, ఉత్పత్తులపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యానవన శాఖ లక్ష్యాలు ప్రగతిని గురించి ఆసక్తికర చర్చ నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు, వ్యవసాయ శాఖాధికారి కే.శ్రీధర్, పశుసంవర్ధక శాఖ జెడి జయరాజు, వంశధార ఎస్ఈ రాంబాబు, నీటి పారుదల శాఖ ఎస్ఈ పొన్నాడ సుధాకర్ రావు, మత్స్య శాఖ డిడి శ్రీనివాసరావు, మార్క్ ఫెడ్ డిఎం రమణి, సెరికల్చర్ ఆఫీసర్ రాజేంద్ర ప్రసాద్ బాబు, ఉద్యానవన శాఖాధికారి అర్.వి.వి.ప్రసాద్, మార్కెటింగ్ ఏడి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెవిన్యూ డే

విశాలాంధ్ర - కవిటి : మండల కేంద్రమైన కవిటి తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ లక్ష్మి అధ్యక్షతన రెవిన్యూ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జూన్ 20వ తేదీన రెవెన్యూ డే గా నిర్వహించడం జరిగిందని అన్నారు. రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు పట్ల అడంగల్,ఆర్ ఎస్ ఆర్,వన్ బి, రెవెన్యూ శాఖ ధైనందిక కార్యక్రమాలను రైతులకు ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ పి రామచంద్రరావు, ఆర్ఐ రమణ మూర్తి, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్టంలో విద్యావ్యవస్థ బలోపేతమే సర్కార్ లక్ష్యం

విశాలాంధ్ర - పొందూరు : రాష్టంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయడమే కూటమి సర్కార్ లక్ష్యమని టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహన్, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కూన వెంకటసత్యనారాయణలు అన్నారు. గురువారం పొందూరు మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వ హించారు. మండలంలోని ఏపీ మోడల్స్కూల్ కేజీబీవీ, మహాత్మా జ్యోతిభాపూలే, లోలుగు జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల, పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఈ కిట్లును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-1 పి.వి.రామరాజు, ఎంఈవో- పి.రాజారావు, టిడిపి నాయకులు బాడాన శేషగిరి నాయుడు, బలగ శంకరభాస్కరరావు, అనకాపల్లి శ్రీరంగ నాయకులు (చిన్నరంగా), మద్దెల శ్రీనువాస్, లోలుగు వెంకట్, కామరాజు, చోళ్ల శ్రీనునివాసరావు, ఆదినారాయణ, కాలెపు శ్రీనివాస్,మండల బిజెపి నేత పేరూరు శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్స్ హెచ్.ప్రభాకర్, ఆర్. సౌమ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండలంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సేవల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర - నరసన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న పలు సేవలపై అవగాహన కల్పించాలని, తహశీల్దార్, పి.కనకారావు అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ డే నిర్వహించారు. ఈ సంధర్భంగా తహశీల్దార్, కనకారావు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం జూన్, 20వ తేదీన రెవెన్యూ డే నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. అనంతరం తహశీల్దార్, పి.కనకారావుకు, రిటైర్డ్ విఆర్వో, కింజరాపు మోహన్‌కు విఆర్వోలు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిటి. శరత్, ఆర్ఐ, లోకేష్, రెవెన్యూ అధికారులు, అన్వేష్, లుకులాపు శ్రీనివాసరావు, వి.కిరణ్మయి, విఆర్వోలు, జె.గవరయ్య, తోట లక్ష్మణరావు, శ్రీనివాసరావు, శ్యాం, పాగోటి రేవతి, కోటిబాబు, తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

బోరుభద్ర పంచాయతీలో ముమ్మర పారిశుధ్య కార్యక్రమాలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం బోరుభద్ర పంచాయతీలో గురువారము ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు మెయిన్ రోడ్ కి అనుకోని ఇరువైపులా డ్రైనేజీ మరియు ఇరువైపులా ఉండే చెట్టులను తొలిగించి రోడ్ పక్కన ఉండేతటువంటి చెత్తను తొలగించే కార్యక్రమము చేపట్టినట్లు నిర్వాకులు తెలిపారు. జేసీబీ సహాయం తో ట్రాక్టర్ కి డంపింగ్ చేసి బయటకు వేయడం జరిగింది మిగతా ప్రదేశాలలో ఉన్నటువంటి చెత్తను రేపు తీయ్యడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

కొత్తూరులో ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కొత్తూర : ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు ఇక్కడ ఘనంగా జరిగాయి. టీడీపీ నాయకులు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు టీడీపీ కార్యాలయంలో కట్ చేశారు. ఆమె మహిళా లోకానికి స్ఫూర్తి దాయకం అని లోతుగెడ్డ అన్నారు. భర్త రాజకీయంగా కష్టాల్లో ఉంటె న్యాయం గెలవాలన్న నినాదంతో రాష్ట్రమంతా పర్యటించి టీడీపీ శ్రేణుల్లో ధైర్యం నింపిన వీర వనిత, అర్ధాంగి అనే పదానికి అర్థం తెలిపిన ధీర వనిత నారా భువనేశ్వరి మేడం అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్.ఇందిరారాం, పలువురు మహిళలు పాల్గొన్నారు

ఖరీఫ్ సాగుకు వరి విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - పొందూరు : రాష్ట ప్రభుత్వం ఖరీఫ్ సాగుకు రైతాంగానికి అందజేసే వరి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని తాడివలస సర్పంచ్ తమ్మినేని మణెమ్మ అన్నారు. గురువారం పొందూరు మండలంలోని తాడివలస గ్రామంలో వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే గ్రామంలో సర్పంచ్ తమ్మినైన మణెమ్మ పర్యవేక్షణలో పారిశుద్ధ్య పనులను, మురుగు కాలువలలో పూడికతీత పనులను చేపట్టారు. అనంతరం తాడివలస జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల కిట్లును అందజేశారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమాలలో ఈవోపీఆర్డీ పి.సింహాచలం, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ చైతన్య, ప్రధానోపాధ్యాయులు ఐల్ల కంటయ్య, ఉపసర్పంచ్ తిర్లంగి చలపతిరావు, మాజీ సర్పంచ్ లక్ష్మణరావు, తమ్మినైన పూర్ణారావు, సీపాన భాస్కరరావు, మెట్ట శ్రీనివాసభట్లు, తమ్మినైన అమ్మినాయుడు, సచివాలయం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ లోని డి. మరువాడ, సి. మరువాడ, ఆర్. మరువాడ మరియు చొక్కరవానిపేట ఎలిమెంటరీ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ మేరకు సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. దాసురాజు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ భీమరావు, మాజీ సర్పంచ్ కొర్లయ్య, నూకయ్య, వార్డ్ మెంబెర్ బాలరాజు, చైర్మన్లు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

సందేశాత్మకమైన లఘు చిత్రానికి నగదు బహుమతి

జిల్లా ఎస్పీ జి.ఆర్ రాధిక

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జూన్ 26 తేది అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి ప్రజల్లో అవగాహన, చైతన్యం కల్పించేలా మూడు నిమిషాలు గల ఓ లఘు చిత్రాన్ని చిత్రీకరించి 6309990940 (పీఆర్వో) జూన్ 25 తేది ఉదయానికి వాట్సాప్ ద్వారా (హెచ్.డి క్వాలిటీ)పంపించాలని జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక ఓ పత్రికా ప్రకటన ద్వారా కోరారు. వచ్చిన లఘు చిత్రాలను ఎంపిక చేసి మొదటి బహుమతి నకు 5 వేలు, ద్వితీయ బహుమతి నకు 3 వేలు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జూన్ 26 తేది ఉదయం ఆర్ట్స్ కళాశాల నుంచి 7 రోడ్డు జంక్షన్ వరకు 1 కిమి సైకల్ ర్యాలీ నిర్వహిస్తామని ఈ అవగాహన ర్యాలీలో యువత ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా ఎస్పీ కోరారు.

లుట్టపేటలో పూరిల్లు దగ్ధం..జనసేన ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - పొందూరు : మండలంలోట్టపేట గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించి ఓ నిరుపేద పూరిల్లు దగ్ధ మయింది. పొట్టకూటి కోసం ఉదయాన్నే కూలికని వెళ్ళగా అంతలోనే అగ్ని ప్రమాదం సంభవించడం కారణంగా ఇంటిలో నిత్యవసర వస్తు వులు సైతం అగ్నికి ఆహుతయింది. విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా జనసేన పార్టీ జనరల్ సెక్రెటరీ కొంచాడు చిన్నం నాయుడు తో కూడిన మండల జనసేన బృందం సందర్శించి కావలసిన నిత్యవసర వస్తువులను అందజేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి అవసరమైన గృహ నిర్మాణ పథకాన్ని వర్తించేలా కృషి చేస్తామన్నారు. గృహ మంజూరుకు జిల్లా జనసేన నాయకత్వంతో పాటు స్థానిక ఎమ్మెల్యే కూన రవి కుమార్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు గార బాబురావు, ముల్లు హరినాథ్, జమాన అప్పలనాయుడు, శివ, గోవింద, తరుణ్, గణ, బాలు, సురేష్, సంతోష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం నరసాపురం పంచాయతీ మాల నరసాపురం గ్రామానికి చెందిన దళిత మహిళలపై దాడి చేసిన సంఘటన గురువారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం దళిత మహిళ ఎడ్ల. ఈశ్వరి గురువారం ఉదయం కిరాణా షాప్ కు వెళ్లగా అదే గ్రామానికి చెందిన ఆవాల సంతు, ఆవాల గోపి, ఇచ్ఛాపురం ఆనందరావు, చిన్ని శీను, బి. మహాలక్ష్మి, బి.సుబ్బారావు లు కలిసి కులం పేరుతో దూషించి దాడి చేశారు. ఆ దాడిని అడ్డుకోవడానికి వచ్చిన మరో దళిత మహిళ జామి. భారతపై బండరాయితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన వీరిని కోటబొమ్మాళి సామాజిక ఆసుపత్రిలో చికిత్స పొందారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు సంతబొమ్మాళి పోలీసులు తెలిపారు. దళితులు మాపై దాడి చేశారంటూ మహాలక్ష్మి తదితరులు రిటర్న్ కంప్లైంట్ ను సంతబొమ్మాళి పోలీసులకు అందజేశారు. ఇరువురు కంప్లీట్‌పై దర్యాప్తు చేసి చర్యలు చేపడతామని పోలీసులు తెలిపారు.

సికిల్ సెల్ ఎనిమీయా వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర - మెళియాపుట్టి : సికిల్ సెల్ ఎనిమీయా జన్యు పరమైన వ్యాధని వెలుగు ఏపీఎం లలిత అన్నారు. గురువారం నాడు ప్రపంచ సికిల్ సెల్ ఎనీ మియా నివారణ దినోత్సవంలో భాగంగా మండలంలో గల సవర మర్రిపాడు గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించిన అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి అనేది వారసత్వంగా వస్తుందని తెలియజేస్తూనే రక్తహీనత, అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తదితర సమస్యలు అధికమ వుతాయని కాబట్టి దాని నివారణ కై అధికంగా నీరు త్రాగడం, వైద్యుల సలహాలు సూచనలతో మందులను వాడాలని సూచించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ఆమెతో పాటు వెలుగు సీసీలు వీరన్నాయుడు, బాలకృష్ణ, వీఓఏ మన్మధరావు, మహిళలు తదితరులున్నారు.

ఆలయ నిర్మాణానికి దాతల సహకారం

విశాలాంధ్ర - కవిటి : ఆలయాలు అభి వృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరం అని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు అన్నారు. ఈ మేరకు కవిటి గ్రామ బీచ్ రోడ్డు లో నూతనంగా నిర్మాణ పనులు చేపడుతున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయానికి బోరివంక గ్రామానికి చెందిన గెస్ట్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, ఉపాధ్యాయులు బల్లెడ శంకర్రావు 12 వేల రూపాయలు విలువచేసే రెండు ట్రాక్టర్ల చిప్స్ ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతల దాతృత్వ హృదయానికి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాపయ్య రెడ్డి, మొగలిపురి సీతాలు, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గున్నారు.

ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే యోగా అవసరం

విశాలాంధ్ర - జలుమూరు : ప్రతి మనిషి ప్రశాంతంగా సుఖంగా ఆరోగ్య వంతంగా ఉండాలి అనుకుంటే ప్రతినిత్యం ఒక గంట కాలం యోగా కి కేటాయించాలని సారవకోట మండలం అవలింగి జేబీటి పాఠశాల అధిపతి మోహన్ గాంధీ అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన యోగా కార్యక్రమాన్ని గురువారం పాఠశాల ఆవరణలో పిల్లలకు యోగా కార్యక్రమాన్ని చేపట్టించారు. ప్రతిరోజు ఒక అర్ధ గంట సేపు విద్యార్థులచే ఈ కార్యక్రమాన్ని చేపట్టిస్తామని మోహన్ గాంధీ తెలిపారు.

విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : చిన్నతుంగాం సచివాలయంలో సబ్సిడీ విత్తనాల పంపిణీ పంపిణీ చేశారు. కార్య క్రమంలో సర్పంచ్ శిమ్మ గోవింద, ప్రగడ గోపాలరావు, ప్రసాదు, ధర్మాన అచ్యుత రావు, పెద్దపు నాగేశ్వర రావు, మార్పు ఈశ్వర రావు, మార్పు కోటేశ్వర రావు, బెండి మల్లేసు, గున్న మల్లేసు, అప్పిని కాంతారావు రైతులు పాల్గన్నారు.

గ్రామ స్థాయి నుండే శానిటేషన్ ప్రారంభించాలి : కలెక్టర్ మనజిర్ జిలాని నమూన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : గ్రామ స్థాయి నుండే శానిటేషన్ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ అధికారులను ఆదేశించారు. వెక్టర్ బోర్న్ డిసీజెస్ పై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన జిల్లా సమన్వయ కమిటీ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాజిటివ్ కేసు ఎక్కడైనా గుర్తిస్తే తక్షణమే అక్కడ చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై జిల్లా మలేరియా అధికారి ఎం. సత్యనారాయణ మాట్లాడుతూ వర్షాలు కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే పరిస్థితి ఉందన్నారు. ఇటీవల మలేరియా కేసు పలాస మున్సిపాలిటీలో వచ్చిందని డిఎంఓ చెప్పగా అక్కడ చేపడుతున్న చర్యలు పై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. డోర్ టు డోర్ సర్వే చేయాలని ఆదేశించారు. మందసలో ఒక కేసు వచ్చిందని చెప్పారు. 2023లో డెంగ్యూ 54 కేసులు వచ్చాయని,

2024లో డెంగ్యూ కేసులు 6 వచ్చాయని, ఇందులో రూరల్‌లో 5 (పొందూరు, రణస్థలం, శ్రీకాకుళంలో సింగుపురం, శ్రీకాకుళం రూరల్, సోంపేట మండలం కొర్లాం) , ట్రైబల్ (హిరమండలం) 1 కేసు వచ్చినట్లు చెప్పారు. 2023లో మలేరియా 11కేసులు వచ్చినట్లు చెప్పారు. 2024లో ఇప్పటి వరకు 2 మలేరియా కేసులు వచ్చినట్లు వివరించారు. ఇందులో ఒకటి పలాస మున్సిపాలిటీలో, మరొకటి మందస మండలం చీపి గ్రామంలో వచ్చిందన్నారు. మున్సిపాలిటీల్లో స్ప్రే ఎవరు చేయిస్తున్నారు, గ్రామాల్లో అన్ని గృహాలకు చేస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం, శనివారం, ఆదివారం లలో డ్రైడేగా పాటిస్తారన్నారు. పంచాయతీ రాజ్, మున్సిపాలిటీలలో నాణ్యమైన శానిటేషన్ ఉండాలని ఆదేశించారు. గ్రామాల్లో శానిటేషన్ పై డిపిఓ, మున్సిపల్ కమిషనర్లు తక్షణమే పర్యవేక్షించాలన్నారు. శానిటేషన్ బాగుంటే డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ఉండవని చెప్పారు. శానిటేషన్ పై తీసుకున్న చర్యలు పై డిపిఓ ను కలెక్టర్ అడుగగా జడ్పీ సీఈవోతో కలసి ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులుతో ఇప్పటికే టెలీకాన్ఫరెన్స్ నిర్వహించినట్లు కలెక్టర్ కు డిపిఓ వెంకటేశ్వరరావు వివరించారు. ఈ సమావేశంలో ఇన్ చార్జ్ డిఎంహెచ్ఓ ప్రసాదరావు, జడ్పీ సీఈవో వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ జిజె బెన్హర్, డిపిఓ వెంకటేశ్వరరావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్లు, డిఈఓ వెంకటేశ్వరరావు, బిసి వెల్ఫేర్, అనూరాధ, మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, అసిస్టెంట్ మలేరియా అధికారులు, విబిడి కన్సల్టెంట్, ఎంటిఎస్, తదితరులు పాల్గొన్నారు.

25 నుంచి స్వయం ఉపాధి శిక్షణ

విశాలాంధ్ర - ఎచ్చర్ల : యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఈనెల 25వ తేదీ నుంచి టైలరింగ్ లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ కల్లూరు శ్రీనివాస రావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంత మహిళల కోసం టైలరింగ్‌లో 30 రోజులు పాటు శిక్షణ ఇస్తామన్నారు 19 45 ఏళ్లలోపు గల మహిళలు శిక్షణకు అర్హులని చెప్పారు శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు వివరాల కోసం ఫోన్ నెంబరు 7993340407, 9553410809 కు సంప్రదించాలన్నారు

లే అవుట్‌లకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర - ఆమదాలవలస : ప్రభుత్వ అనుమతులు లేని లే అవు ట్ లలో నిర్మాణాలను పరిగణలోకి తీసుకోమని లేఔట్లకు అనుమతులు తప్పనిసరి అని మున్సిపల్ కమిషనర్ జి.రవి అన్నారు. గురువారం మెట్టక్కివలసిలోని 147 పి సర్వే నెంబర్ గల లేఔట్‌కి ఎటువంటి అనుమతులు లేక పోవడంతో ఎటువంటి నిర్మాణాలు చేపట్టొద్దని తెలిపారు. ఆ లేఔట్ అనధికారికంగా వేశారని దీనికి టిటిసిపి నుండి గాని సుడా నుండి గాని అనుమతులు పొందలేదు అన్నారు. ప్లాట్లు అమ్మడం కొనడం నిషేధించడం జరిగిందన్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే అటువంటి నిర్మాణాలను తొలగించడమే కాకుండా ఆ యజమానిపై పురపాలక సంఘం చట్టం 1965 ఉపయోగించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

డిగ్రీ ఆరో సెమిస్టర్ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆరో సెమిస్టర్ (ఇంటర్న్షిప్) ఫలితాలను గురువారం విడుదల చేశారు మొత్తం 9,832 మంది హాజరు కాగా 9,777 మంది ఉత్తీర్ణులై 99.44 ఫలితాలు సాధించారు బీఈడీ మూడవ సెమిస్టర్ కు 1027 మంది హాజరు కాగా 875 మంది ఉత్తీర్ణులై 85.2 శాతం ఫలితాలు సాధించారు ఫలితాల వివరాలను జ్ఞానభూమి పోర్టల్‌లో నమోదు చేసినట్లు పరీక్ష విభాగం డీన్ డాక్టర్ ఎస్ ఉదయభాస్కర్ తెలిపారు.

ఐటిఐలో 124 మంది ప్రవేశాలు

విశాలాంధ్ర - ఎచ్చర్ల : జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐ లలో ప్రవేశం కోసం ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటిఐ లో కౌన్సిలింగ్ కొనసాగు తోంది మూడో రోజు అయిన గురువారం 522 మంది హాజరు కావలసి ఉండగా 232 మంది హాజరై 124 మంది వివిధ ఐటిఐ లలో సీట్లు పొందారు.

మధుర ఫలం..చేదు నిజం..!

కార్బయిట్ మగ్గిస్తున్న పండ్లతో ప్రమాదం

అనారోగ్యం బారిన పడుతున్న ప్రజలు



విశాలాంధ్ర - పలాస : మార్కెట్ దొరికే పండ్ల ను కొనుగోలు చేసి కుటుంబంతో సహా తినే కాలం. మామిడి, అరటి, సపోటా, దానిమ్మ, ద్రాక్ష. ఫలమేదైనా అవి తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు చెబుతుంటారు. కాని సహజ సిద్ధంగా పండిన ఫలాల్లో మాత్రమే పోషకాలు ఉంటాయి. కృతిమ పద్ధతుల్లో రసాయనాలు ఉపయోగించి మగ్గబెట్టిన పండ్లను తింటే ఆనారోగ్యానికి గురి కాక తప్పదు. అయితే వ్యాపారుల లాభాపేక్ష ఆలోచన కార్బయిడ్ మగ్గబెట్టిన పండ్లు మార్కెట్ లో ముంచెత్తుతున్నాయి. వేసవి నేపథ్యంలో ప్రస్తుతం ప్రధానంగా అందరూ నిగనిగ లాడుతూ కనిపిస్తున్న మామిడి పండ్లపై మనసు పారేసు కుంటున్నారు. ప్రజారోగ్యం గురించి కనీసం పట్టించుకోని అధికారులు షరా మామూలుగా చూసీచూడనట్లుగా వది లేస్తున్నారు. మధుర ఫలాల వెనుక దాగి ఉన్న చేదు నిజాన్ని గుర్తించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. బహిరంగ మార్కెట్లో విచ్చలవిడిగా.. పండ్లపై కార్బయిడ్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించినా, కోర్టులు ఆదేశించినా క్షేత్ర స్థాయిలో వాటిని ఆమలు చేసేవారే లేరు. దీంతో వ్యాపారులు పక్వా నికి రాక ముందే పచ్చికాయలను కోసేసి వాటికి రసాయనాలు వినియోగించి పండ్లుగా మారుస్తున్నారు. కార్బైడ్ వేసి మగ్గ పెట్టడం, పొగపెట్టి మగ్గ పెట్టడం, ఇథనాల్ వంటి రసాయనాల్లో ముంచి పచ్చికాయలను పండ్లుగా మార్చి మార్కెట్లో విక్రయిస్తున్నారు. వేసవి సీజన్లో ఎక్కువగా మామిడి కాయలు దిగుమతి అవుతుండటంతో వాటిని కొనుగోలు చేస్తున్న వ్యాపారులు తోటల్లోనే కార్బైడ్, ఇథనాల్ వంటి రసాయనాలతో మగ్గబెట్టి మార్కె టేకు తరలిం చేస్తున్నారు. ఇది తెలియని అమాయక ప్రజలు వాటిని కొనుగోలు చేసి తిని అనారోగ్యానికి గురవుతున్నారు. మామిడి పంట ఈ ఏడాది అర కోర ఉండడం తో ఈ ఏడాది మామిడి పండ్ల ధరలు ఆకాశాన్నంటుతు న్నాయి. కేజీ ధర రూ.100 నుంచి రూ.150 పలు కుతుండడంతో ప్రజలు వాటిని కొనాలంటేనే భయపడిపోతున్నారు. పోనీ ధర ఎక్కువైనా కొం దామంటే అవి సహజంగా పండినవో. రసాయనాలతో మగ్గించినవో అర్థం కాక కొనుగోలుదా రులు తలలు పట్టుకుంటున్నారు. ఈ సంవత్సరం దిగుబడి తగ్గిపోవడం కూడా ధర పెరగడానికి కార ణంగా కనిపిస్తుంది.

రసాయనాలతో ఆరోగ్యానికి ప్రమాదం :
పండ్లు త్వరగా పక్వానికి రావడానికి రకరకాల రసాయనాలు వినియోగిస్తుంటారు. అలా రసాయనాలతో మగ్గబెట్టిన పండ్లు తినడం వల్ల ఆరోగ్యానికి ప్రమాదం. వాటివల్ల జీర్ణ వ్యవస్థ దెబ్బతినడంతో పాటు ఆరోగ్య సమస్యలు వస్తాయి. సహజసిద్ధంగా పండిన పండ్లనే తినాలి. ఆహార కల్తీ నిరోధక అధికారులు మార్కెట్ లో తనిఖీలు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది.

డాక్టర్ కూన మోహన్ బాబు
ప్రముఖ ఫిజీషియన్ వైద్యులు
పలాస

మొబైల్‌లకు లాక్ అండ్ సెక్యూరిటి తప్పనిసరి

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : మొబైల్ ఫోన్లు వాడే ప్రతీ ఒక్కరు ఫోన్లుకు లాక్ అండ్ సెక్యూరిటి తప్పనిసరిగా వేసుకోవాలని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న కొత్త సాఫ్ట్వేర్లు ద్వారా ఫోన్లులో ఉండే డేటాకు సెక్యూరిటీ వేసుకోవాలన్నారు. మొబైల్ ఫోన్ కొనుగోలు చేసిన అనంతరం బిల్లు, ఐఎంఈఐ నెంబర్, ఇతర వివరాలు భద్రంగా ఉంచుకోవాలన్నారు. విలువైన సమాచారాన్ని ఫోన్లలో ఉంచకుండా జాగ్రత్త వహించాలన్నారు. జిల్లాలోని మొబైల్ ఫోన్లు పోగట్టుకున్న బాధితలు ఇచ్చిన సమాచారం మేరకు మొబైల్ ఫోన్లు ట్రేస్ చేసి బాధితులకు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అందజేశారు. పోగొట్టుకున్న విలువైన మొబైల్ రికవరీ చేసి బాధితులకు అందజేయడం లో కృషి చేసిన సైబర్ సెల్ సిబ్బందిని ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

వివరాలు నమోదు చేసుకోవడం ఇలా... మొబైల్ పోగొట్టుకున్న భాదితులు (డిపార్ట్మెంట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్) వారి ఆద్వర్యంలో ఉన్న (సెంట్రల్ ఎక్విపెమెంట్ ఐడెంటి రిజిస్టర్ పోర్టల్ ద్వారా సీఈఐఆర్.జీవోటీవీ.ఇన్ అనే పబ్లిక్ వెబ్ సైట్ లో పోగొట్టుకున్న మొబైల్ ను తిరిగి పొందుటకు గాను బ్లాకింగ్ రిక్వెస్ట్ ను రిజిస్టర్ చేసుకోవాలన్నారు. సదరు మొబైల్ యొక్క ఐఎంఈఐ నెంబర్లు బ్లాక్ అయిన తరువాత ఆ రిక్వెస్ట్ ను మేము రిసీవ్ చేసుకుని, సదరు మొబైల్ ను ట్రాక్ చేసి, రికవరీ చేసిన తరువాత మొబైల్ ను, అన్ బ్లాక్ చేసి మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తికి సదరు మొబైల్ ను ఇస్తున్నామన్నారు. గురువారం 72 ఫోన్‌లు బాధితులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు డా.జి.ప్రేమ్ కాజల్, వి. ఉమామహేష్ రావు, సైబర్ సెల్ సీఐ శ్రీనివాస్,సైబర్ సెల్ సిబ్బంది రమేష్, శేష గిరి, శరత్, అరవింద్, సత్యనారాయణ,సుదీర్ పాల్గొన్నారు.

ఆర్ అండ్ బి మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస నుండి శ్రీకాకుళం రోడ్డు నిర్మాణపు పనులు గత ప్రభుత్వం లో నిలిచిపోయినందున వాటిని త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారులు మరియు భవనములు శాఖ మంత్రి ని ఆమదాలవలస శాసన సభ్యులు కూన రవి కుమార్ కలిసి కోరారు. ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పందిస్తూ ఎమ్మెల్యే రవికుమార్ ను రోడ్డు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోడ్డు పై జరిగిన మరణాలు ప్రమాదాలు పై చర్చించారు. అర్ధాంతరంగా నిలిచి పోయిన రోడ్డు పనులను ప్రారంభించి పూర్తి చేయాలని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మృత్యు మార్గమైన రోడ్డు తక్షణమే మరమ్మతులు చేసి ప్రమాదాలను నివారించాలని సంబంధిత గుత్తేదారుకు ఆర్ అండ్ బి మంత్రి టెలిఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చారు. శ్రీకాకుళం రైల్వే స్టేషన్ కు చేరుకునే ప్రధాన శ్రీకాకుళం ఆమదాలవలస రహదారి అధ్వానంగా మారడంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని గత ప్రభుత్వ వైఫల్యాలను మంత్రికి వివరించారు. రవికుమార్ అభ్యర్థన మేరకు సానుకూలంగా స్పందించిన మంత్రి కాంట్రాక్టర్ తో మాట్లాడి పను లు త్వరితగతిన పూర్తి చేయాలని అదే ఆదేశాలు అందించినట్లు రవి కుమార్ తెలిపారు. రోడ్డు పనులు గురువారం నుంచి ప్రారంభం అవుతున్నట్లు ఇందుకు సంబంధించిన బిల్లులను కాంట్రాక్టర్‌కి తక్షణమే అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారని తెలిపారు.

సాగునీటి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే రమణమూర్తి

విశాలాంధ్ర - జలుమూరు : ఎట్టకేలకు సాగునీటి పనులకు స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి గురువారం సాయంత్రం శ్రీకారం చుట్టారు. జలుమూరు మండలం టెక్కలిపాడు 24 ఆర్ నరసన్నపేట బ్రాంచ్ కాలువ పూడిక తీత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదేళ్ల సాగునీరు కాలువలు మరమ్మ తులు లేక రైతులు అనే కష్టాలు పడ్డారని అన్నారు. ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్ర నాయుడు, వంశధార శాఖ అధికారులు, లింగాలవలస సర్పంచ్ ప్రతినిధి దుంగ స్వామి బాబు, నియోజకవర్గ రైతు కమిటీ అధ్యక్షులు పంచిరెడ్డి రామచంద్రరావు, ఆ పార్టీ నేతలు పిరియా వెంకట్రావు, ఎంపీటీసీ ప్రతినిధి గుండ రామకృష్ణ, దుంగ సిమ్మన్న, పలువు రైతులు పాల్గొన్నారు.

హోంగార్డుకు ఒక రోజు వేతనం అందజేత

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జిల్లా హెూమ్ గార్డు యూనిట్ నందు విధులు నిర్వర్తించి ఏప్రిల్ నెలలో ఉద్యోగ విరమణ పొందిన హెూమ్ గార్డు గొర్లే రాజు కు జిల్లాలో గల సహచర హెూమ్ గార్డు ఉద్యోగస్తులు స్వతహాగా అందరూ కలిసి ఒక్కరోజు గౌరవ వేతనాన్ని సేకరించిన సుమారు 4.17లక్షల రూపాయల నగదు చెక్కును గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పి జి.ఆర్.రాధిక చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఇచ్చిన నగదును భవిష్యత్తు, కుటుంబ అవసరాలు మేరకు ఉపయోగించుకోవాలని, ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పి కోరారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీ జి. ప్రేమ్ కాజల్ ఆర్.ఐ. సురేష్ ఉన్నారు.

గోవిందపురంలో విత్తనాలు పంపిణి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం గోవిందపురం గ్రామ పరిధిలో ఉండే రైతులకు గ్రామ పెద్దలు రెడ్డి అప్పన్న పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, వ్యవసాయ అధికారి రాళ్లపాటి అప్పారావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ బాలకృష్ణ, సాయిరాజు, రైతులు మెండ ధర్మారావు, యర్నగుల నారాయణరావు, కొండాల ముకుందరవు, ఇప్పిలి కంటయ్య, యాలాల ఆనందరావు,సీరపు అప్పలరాజు గారు పాల్గొన్నారు.